# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 211 పేజీలు - 08 మంగళవారం 24 జూన్ 2025


## కేబినేట్‌లో కుర్మలకు స్థానం కల్పించాలి

**- గాంధీభవన్ ముందు గొర్రెకాపరుల నిరసన**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. గొర్రెల కాపరులు లారీలో గొర్రెలు, మేకలతో గాంధీభవన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. సంక్షేమ సంఘం నేత శ్రీహరి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసే వరకు తమ నిరసన కొనసాగుతుందని నేతలు తెలిపారు. పోలీసులు ఉన్నా గాంధీభవన్‌లోకి లారీ రావడంపై పలువురు కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘ విద్రోహశక్తులు వస్తే పరిస్థితి ఏంటని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై

# ఫోకస్

☛జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం ☛గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి

మిగతావి 2లో

## ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

☛గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ

☛కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్

☛రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 23:** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో

మిగతావి 2లో

### ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో

# కీలక నిర్ణయం

☛చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం

☛కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత

☛కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం

☛రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ

☛బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం

☛కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని

మిగతావి 2లో



## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

**- మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్

మిగతావి 2లో

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి**




### రైతు భరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

☛ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల ☛నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు ☛డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి





## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

☛నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం

☛నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్

☛వాతావరణ విభాగం హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** హైదరాబాద్ మహా నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం

మిగతావి 2లో

### పేదల ఇళ్లపై, పోడు భూములపై

# బుల్డోజర్ దాడులు

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూముల పైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం

మిగతావి 2లో

### పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ


# బిఆర్ఎస్

☛రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

☛హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు

☛28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక

☛నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**తొలి అక్షరం/నిజామాబాద్,జూన్23:** బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభి ంచనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు

మిగతావి 2లో

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబో యే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికా రులతో కలిసి మంత్రి పరిశీలించారు.

మిగతావి 2లో

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మామూలు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఈూఖఆఅఏ ఎండి ముషాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపుచేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుధియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. సోమ వారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతి తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్లను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్23:** రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

# ఘనంగా అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం

**● నిర్వహించిన బాలవికాస జనవికాస సంస్థ ప్రతినిధులు**






**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 23:** దంతాలపల్లి మండల బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సెంటర్ నుండి బాలవికాస వీధి వరకు ర్యాలీని నిర్వహించి సమావేశము ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఉమ్మడి మండలంలో నుండి వితంతువులు వందమంది వరకు హాజరై వారి యొక్క సాధక బాధలను చెప్పుకొని చాలా దుఃఖించారు వారికి బాలవికాస అండగా ఉండి వారికి ఎన్నో రకములైనటువంటి ధైర్యం నుండి మీటింగ్లను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారని మరియు ఆర్థికంగా కూడా వారి పిల్లలకు వారికి సహాయాన్ని అందించడం వల్ల పిల్లలను చదివించుకుంటున్నామని బాలక్కను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య మాట్లాడుతూ అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం (International Widows Day)ప్రతి సంవత్సరం జూన్ 23న జరుపుకుంటారని ప్రపంచవ్యాప్తంగా ఇది జనరల్ అసెంబ్లీ ద్వారా ఐక్యరాజ్య సమితి (United Nations) 2010లో అధికారికంగా ప్రకటించింది.వితంతువులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, మానసిక సమస్యలపై అవగాహన పెంచడం,వారికి న్యాయం, హక్కులు, జీవితోన్నతి కల్పించాలనే లక్ష్యంతో ఈ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.చాలా దేశాల్లో వితంతువులు వైవాహిక హక్కులు, ఆస్తి హక్కులు కోల్పోతున్నారు.వితంతువు అవడం ద్వారా జరిగే వివక్ష, ఒంటరితనం, పేదరికం వంటి సమస్యలపై ప్రపంచాన్ని దృష్టి పెట్టేలా చేయడం.పునర్వివాహం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలనే అవశ్యకతను తెలియ చేయాలనిభారతదేశంలో వితంతువులు చాలా మంది సాంస్కృతికంగా, ఆచారాలతో దూరంగా ఉండే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితులను మారుస్తూవితంతువులు దయ, సహానుభూతి మాత్రమే కాదు, అవకాశాలు,గౌరవం,మద్దతు కూడా అర్హులువారికి సమానత్వం, గుర్తింపు, భవిష్యత్తు మాటలను చూపించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి అమ్మవారు అయినటువంటి శ్రీమతి ఆలంపల్లి హిమాదేవి వీరభద్రం అయ్యగారు ముందుండి వారి అందరికీ బొట్టు పూలు గాజులను అందించి వారికి ధైర్యాన్ని బొట్టు పూలు గాజులకు అందరూ అర్హు లేనని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస, జనవికాస సంస్థ ప్రతినిధులు అయినటువంటి కందనూరి సుకన్య, మార్గం శోభారాణి, గుగ్గిళ్ళ స్వర్ణలత, స్వరూపారాణి,విలేజ్ లీడర్స్ అయినటువంటి అంకం వెంకటరత్నం, చలమల్ల నిర్మల, అక్కెర ఊర్మిళ, తుమ్మనాగలక్ష్మి, కుంభాల నాగలక్ష్మి, సావిత్ర, అలివేల, రేణుక, సరిత, వారణాసి పద్మ, సుభద్ర,బండి సోమక్క, వితంతువులు మహిళలు 100 వందమంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

**● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అన్నారు. పత్తిపాక ,బంజరుపల్లి, గొల్లపల్లి,గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్, నర్సంపేట కోర్ట్ ఏజిపి బండి శివకుమార్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,పత్తిపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ ఉసిల్లపాటి రాజు,బంజరుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు, నాయకులు జనగం వెంకన్న,గొల్లపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు నాదారపు మహేందర్, అప్పం శ్రీనివాస్,వంగరాజు కంది నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి




**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 23:** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్ ) సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ మాట్లాడుతూఏక్ దేశ్ మే దో విధాన్ , దో ప్రధాన్, దో నిషాన్ నహీ చెలేగా.. నహీ చెలేగా..ఈ నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారు దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత.. దేశంలో జాతీయవాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పన ఇవాళ BJP పార్టీ రూపంలో మహావృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.. ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకాశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత ఆయన.. BJP పార్టీ మాతృ సంస్థ భారతీయ జన సంఘ్ BJS పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్‌లి (జూన్ 23, 1953) సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించి గుర్తు చేస్తుకుందాం.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేరుగు యాకయ్య మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నెలకుర్తి శారద రెడ్డి బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్ నన్నే బోయిన ఉమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పేదల విద్యపైన చిత్త శుద్ధిలేని రాష్ట్ర ప్రభుత్వం

**● కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ, విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు, బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రకటనలకి ఆర్భాటాలకే పరిమితమైన మెనూ ఎక్కడా సక్రమంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది లేరని కనీసం ఈ పూటన ఏమి పెట్టాలి అనేది కూడా ప్రభుత్వం నిర్ణయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మెరుగైన విద్య అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారూ. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నాగిలి కవిత, బోనగిరి స్వాతి, సుక్క కిరణ్, మహేశ్వరి, శ్రావణి, చిలుకూరి కళ్యాణి, బాష్పం సుమలత, వక్కాల రేణుక, లక్ష్మణ్, కిరణ్, శ్రావణి, కృష్ణవేణి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సన్మానం

**● చల్లా రగోతం రెడ్డి**




**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల కు నెక్కొండ మండల వాస్తవ్యులు చల్ల రగోతం రెడ్డి వారి తల్లిదండ్రులు చల్ల యశోద- వీరయ్య వారి సహోదరుడు శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం నెక్కొండ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రగోతం రెడ్డి ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. కావున చాలా సంతోషదాయకం అని అన్నారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో రోజురోజుకు పిల్లల నమోదు శాతం తగ్గుతూ వస్తున్నది, కావున గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే విధంగా కృషి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం రెడ్డి దాతృత్వంతో ముందుకు వచ్చి విద్యార్థులకు ఈ విధంగా నగదు బహుమతులను ఇవ్వడం చాలా సంతోషదాయకమని అన్నారు.అనంతరం రగోతం రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే రీతిగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి మరియు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రథమ స్థానం పొందిన సరస్వతికి 5000 ద్వితీయ స్థానం పొందిన చరణ్ కు 3000 మరియు తృతీయ స్థానం పొందిన రాకేష్ కు 2000 రూపాయల చొప్పున నగదు పారితోషకం అందించడం జరిగినది.పాఠశాల ఉపాధ్యాయులు మరియు నెక్కొండ గ్రామస్తులు నేతుల సారంగపాణి, తాళ్లపల్లి భాస్కర్,జన్ను రవి,కక్కర్ల నాగయ్య, రామారపు విజయ్, మరియు దొంగల ఐలయ్య పాల్గొన్నారు.

# నూతన మాంటిస్సోరి హైస్కూల్‌లో సోషల్ అవేర్నెస్ కార్యక్రమం

**● హాజరైన సీఐ శ్రీనివాస్, ట్రైనీ ఎస్ఐ కళ్యాణ్**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నూతన మాంటిస్సోరి హై స్కూల్ పాఠశాలలో సోషల్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ సిఐ శ్రీనివాస్ , ట్రైని ఎస్సై కళ్యాణ్ లు విద్యార్థులకు సైబర్ క్రైమ్,సోషల్ అవేర్నెస్,పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపల్ కొత్త మధుకర్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరమని విద్యార్థులు మొక్కలను నాటాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ తాటిపర్తి అంజన్ రెడ్డి, డాక్టర్ ఆర్ ఆనందరావు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ అక్బర్, బి రమేష్, స్వామి,బి తిరుపతి, బి అనూష పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్లా శ్రీను బాబుకు ఘన స్వాగతం

**తొలి అక్షరం/కాజీపేట జూన్ 23:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికై మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన దుద్దిల్ల శ్రీను బాబు కు కండువా కప్పి స్వాగతం పలికిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్. మండల రాహుల్, బుంగ సతీష్, జవ్వాజి రమేష్, కందుకూరి ప్రణయ్, చరణ్ దామెర్ల, హరిచంద్ర, శివ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి




**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 23:** పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు.. .గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల కొంతకాలం గా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు.ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు.ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు.ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు .ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పదివేల రూపాయల ఆర్థిక సహాయం

**- అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి, కందిమల్ల యువసేన అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య) అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల యువసేన అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్ నోముల నరసింహ నోముల యాదగిరి సత్యనారాయణ యువజన నాయకులు నోముల. ప్రవీణ్ నోముల విష్ణు ముత్యాల శివనోముల స్వామి నోముల శివకుమార్ ముత్యాల సాయిలు చిప్పలపల్లి సత్తయ్య అధికారులు పాల్గొన్నారు



## డిగ్రీలో ప్రవేశాలకు చివరి తేదీ 25,

**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 23:** మహబూబాద్ జ జిల్లా కేసముద్రం మండలం ఇంటర్ ఉత్తీర్ణులైనా విద్యార్థులు డీగ్రీలో ప్రవేశించడానికి 25 చివరి తేదీ అని కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయలతో కేసముద్రంలో డిగ్రీ కళాశాలను గత సంవత్సరం ప్రారంభించామని కోర్సులు బికాం , బి ఎ, బి ఎస్ సి,,బి జెడ్ సి , లలో సీట్లు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు కేసముద్రం కళాశాలకు దోస్త్ లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వివరాలకు 7780701084, 7995911680 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు

## అలుపెరుగని శ్రమ జీవి... జర్నలిస్ట్ దిర్శినం శంకర్

- 36 మంది యువకులకు ఉపాధి

-తనకున్న పరిజ్ఞానన్ని ఇతరులకు పంచె స్వభావం

-మొబైల్ టెక్నీషియన్‌గా అందరికి సూపరిచితుడు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** యువత స్వయం శక్తితో ఎదగాలని దీర్ఘ దృష్టితో అతనికి ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజంలో తోటి యువకులకు శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పిస్తు న్నాడు. దాదాపు 39 మంది యువతకు ఉచిత శిక్షణ అంది ంచి నైపుణ్యం గల వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో దీటురాయి. సామాజిక సేవలకు అందరికి ఆదర్శనంగా నిలుస్తున్నాడు. సమాజంలో చుట్టూ జరిగే సమస్యలకు చలించి పత్రిక రంగంలోకి రంగ ప్రవేశం చేశాడు. అనాది కాలంలోనే నియోజ కవర్గంలో విశేషంగా ప్రజాఆదరాభిమానాలు పొందాడు. తన అక్షర కలంతో నవ సమాజ మార్పు కోసం చైతన్యం కల్పించేలా కథనలకు ఆదరణ లభించింది.నేటి యువత ప్రశ్నించే తాత్వాన్ని అలవార్చుకోవాలనే కథనలతో యువతను అద్భుతంగా ఆకట్టుకున్నాయి.నిరంతరం ప్రజా పక్షాన భరోసాగా వేదనలు తీర్చుతు అదర్షంగా నిలుస్తున్నారు.తన రచన విశ్లేషణాత్మక కథనాలతో సమాజాన్ని చైతన్య పరచడంలో ముందుండే వ్యక్తి.

## రోడ్లపై కూరగాయల విక్రయాలు నిలిపివేయాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ కార్పొరేటర్ నార్ల గిరి రామలింగం



**తొలి అక్షరం/కాజీపేట జూన్ 23:** కాజీపేట ప్రధాన రహదారులలో కూరగాయలు విక్రయాలను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నార్ల గిరి రామలింగం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో రోడ్లపై కూరగాయల అమ్మకాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని మార్కెట్లో అమ్మకాలు జరిపే వారికి వ్యాపారాలు సరిగ జరగడం లేదని పేర్కొన్నారు. అనేక సార్లు కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చామని అయినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. కనీసం ఇప్పుడైనా కమిషనర్ చర్య తీసుకొని దీనికి శాశ్వత పరిష్కారం చూడాలని అన్నారు. వెంకట లక్ష్మి కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు బిక్షపతి, రావుల కోమల, రావుల కిషన్, శ్రావణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ నగర్ గ్రామంలో అమ్మకు వందనం కార్యక్రమం

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నివాళులు అర్పించిన తర్వాత కిషన్ నగర్ గ్రామం లో అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు పిట్టల సురేష్, బూత్ అద్యక్షులు గడ్డపు మల్లేష్, బొబ్బిలి గామా మల్లేష్ తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అలాగే గోవర్ధన్ రెడ్డి, కావలి ఆంజనేయులు, కోమటి శ్రీనివాస్, సాలె నరసింహ, సి హెచ్ చెన్నయ్య,వడ్ల శ్రీకాంత్, కాంతల కుమ్మరి లింగం యాదయ్య అంతరం శ్యాంసుందర్ విజయ్ జితేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రంగారెడ్డి మధు బోడంపాటి సత్యం గౌడ్ జోగు నాగభూషణ్ యోగి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇసునాతి శ్రీనివాస్ లస్కర్ నాయక్ ఎస్సీ మొర్చా జిల్లా నాయకులు వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల కళ్ళల్లో ఆనందం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు
- డోర్నకల్ నియోజకవర్గంలో కొన్నివేల కోట్ల అభివృద్ధి పనులు
- కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్



**తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్ 23:** ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న రైతు భరోసానిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని నర్సింహులపేట కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు. సోమవారం తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూ.. వాన కాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసానిధులు విడుదల చేసిందని అన్నారు. రైతు భరోసాతో విత్తనాలు, ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని అన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ, భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చబోతున్నారని ఆయన అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు స్థానిక ఎన్నికలలో సర్పంచ్లు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఖాయమని ఆయన అన్నారు

## గొప్ప మేధావి, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ..

- అఖండ భారతనికి,దేశ ఐక్యతకు నాంది పలికిన రాజకీయ నాయకుడు..
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్..
- షాద్ నగర్ పట్టణ కేంద్రంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** ప్రముఖ పార్లమెంటేరియన్,జాతీయ వాది,మాజీ కేంద్ర మంత్రి ,జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జి వర్ధంతి సందర్బంగా షాద్ నగర్ పట్టణం లో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి,యువమోర్చ నాయకులు ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే" (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు ) అని కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడుశ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారని అన్నారు.అఖండ భారతానికి,దేశ ఐక్యత కు నాంది పలికిన గొప్ప మేధావి అని అన్నారు.అదేవిదంగా దేశంలో మూడోసారి బీజేపీ అధికారం లోకి వచ్చిందంటే దానికి కారణం పూర్వంలో సిద్ధంతాలతో కూడిన జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వల్లనే అని అన్నారు.2047 నాటికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయిన అమృత కాలం వరకు మోడీ గారు వికసిత్ భారత్ లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని,అఖండ భారతం కోసం దేశ ఐక్యత కోసం మనమంతా పాటు పడుదామని అన్నారు.మరియు అమ్మ పేరుతో చెట్టు నాటే గొప్ప కార్యక్రమాన్ని మొడీ పిలుపునిచ్చారని,కావున ప్రతీ ఒక్కరూ చెట్లు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం లో ప్రతీ బూత్ లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం అని తెలిపారు.ఈ సందర్బంగా అందే బాబయ్య మాట్లాడుతూ.. డాక్టర్ ముఖర్జీ తన జీవితాన్ని భారతదేశం ఐక్యత కోసం, భారతదేశం ప్రగతి కోసం అంకితం చేశారనీ అన్నారు. ఆయన తనను తాను ఒక అసాధారణ మైన విద్వాన్ గా, మేధావిగా మలచుకొన్నారు కూడాను" అని పేర్కొన్నారు. జనసంగ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 370 ఆర్టికల్ రద్దు పైన ఎన్నో ఉద్యమాలు చేసి బలిధానం అయిన గొప్ప మహానుభావుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అనంతరం మోడీ గారి పిలిపు మేరకు షాద్ నగర్ పట్టణం లో అమ్మ పేరుతో ఎమ్ఆర్ఓ ఆఫీస్,ఎబి కాంప్లెక్స్ మరియు మల్లికార్జున కాలనీ లో చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, శేరి విష్ణువర్ధన్ రెడ్డి,మోహన్ సింగ్, లష్కర్ నాయక్, సాయి కుమార్, కాసోజు శివ,మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనిక్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్‌కు ఘనంగా సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** నంది అవార్డు గ్రహీత, ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారిచే షాద్నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ తరఫున అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా, త్వరలో వరల్డ్ చారిటీ అవార్డ్స్ తీసుకోబోతున్న అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ ) ను స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ ఉపాధ్యాయ బృందము విద్యార్థిని, విద్యార్థులు ఘనమైన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాస్టర్ అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ ) తన స్వయం శక్తితో కుంగ్ ఫు విద్యను నేర్చుకొని అంచలు అంచలుగా ఎదిగి తన యొక్క ప్రతిభాపాటవాలను తమ విద్యార్థులకు నేర్పుతూ సమాజంలో ఉన్నత స్థాయికి ప్రతి ఒక్క బాల బాలికలు ఎదగాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసిన స్కూల్ యాజమాన్యం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడుకోండి

- జనసంఘ్ వ్యవస్థాపకులు డా" శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులు
- డా"శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఎలికట్ట గ్రామములో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు
- ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** స్వతంత్ర సమర యోధుడు అఖండ భారతాని కోసం ప్రాణాలు అర్పించిన భారత మాత ముద్దుబిడ్డ బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకులు డా" శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదివాస్ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఎలికట్ట గ్రామములో బూత్ కమిటీ అద్యక్షులు కొడవటి నర్సింలు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శివకుమార్ బీజేపీ ఫరూక్ నగర్ మండల కార్యదర్శి,గోనెల రాము,యాదగిరి,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.ఎంకనోళ్ల వెంకటేష్ "ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఎలికట్ట గ్రామములో బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది అనిఅఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయ వాది శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని,ఆయన కన్న కలలు నేడు భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ నెరవేరుస్తున్నారని తెలిపారు.ఆయన వర్ధంతి నీ పురస్కరించుకొని మొక్కలు నాటడం చాలా సంతోషకరమని,మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని,రోజు రోజుకు చెట్లు అంతరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఎజెండా - ప్రతి పేదవాడికి అండ

- అర్హులైన పేదవారికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం బీసీ కాలనీలో మహమ్మద్ షహనా అబ్దుల్ రహీం, అప్నా బజార్ లోని పెండ్యాల లక్ష్మీరాజు, రాజీవ్ నగర్ లోని దుంద్ర మంగా, గుంటూరు బుజ్జి లకు 5లక్షల రూపాయలతో కట్టిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తూ 5 లక్షల రూపాయలతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, చాలా సంవత్సరాల నుంచి ఇండ్లు లేని వారు సొంత ఇల్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని,అలాంటి వారి ఆకాంక్షను తీరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి , నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి, సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దశలో ముందుకు పోతున్నదని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం , శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కుసుమ చేన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామారపు శిరీష రాము, గంధం సుజాత రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, మహమ్మద్ అన్వర్, కక్కెర్ల నాగయ్య, నేతుల సారంగపాణి యాదవ్ , నెక్కొండ పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా, కీర్తి వెంకటేశ్వర్లు, వడ్డూరి కుమారస్వామి, ఎండి అబ్దుల్ రహీంలి, తదితరులు పాల్గొన్నారు.

## నోముల రవివర్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- 20 లక్షల రూపాయల పరిహారం అందించాలీ
- ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల నాయకులు నోముల రవి వర్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది.అతని పార్థివ దేహానికి ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ నోముల రవి వర్మ ఒక వికలాంగుడు అయినప్పటికి ఎన్నో కష్టాలకు ఓర్చి తన కుటుంబాన్ని పోషించుకోవడం జరిగింది.అతని ఆరోగ్యం గత కొంత కాలంగా క్షిణించడం తో వైద్యం అందక, ప్రైవేట్ దవాఖానకు వెళ్లలేక మరణించడం జరిగింది జిల్లాలో వికలాంగులు అనారోగ్యం కారణ వల్ల జిల్లా వ్యాప్తంగా వికలాంగులు ఎంతో మంది ఇలా చనిపోవడం జరుగుతుంది కారణం ప్రభుత్వమే ఎందుకంటే ఉపాధి లేక ఆర్థికంలో కోల్పోయి ప్రవేట్ హాస్పిటల్ చూపించే లేకపోవడం వల్లనే జరిగిందని అయన అన్నారు. అతని మరణం పట్ల ఎన్ పి ఆర్ డి జిల్లా మండల్ కమిటి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. అతని మరణము తో తన కుటుంబం వీదిన పడే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే తన కుటుంబానికి 20 కలక్షల రూపాయల పరిహారాన్ని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్ మంగమ్మ రమాదేవి తిరుమల్ రెడ్డి కే వెంకటేశం కే సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

● ఫోన్ ట్యాపింగ్ కేసును రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకీ అప్పజెప్పాలి: ఎంపీ డీకే అరుణమ్మ





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొనడం జరిగింది. కమ్మధనం గ్రామం ముఖ్య కూడలి లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి అరుణమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీ అరుణమ్మ మొక్కలు నాటడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా కమ్మధనం గ్రామంలో 2 వేల మొక్కలు నాటడం చాలా అభినందించవలసిన విషయం. ముఖ్యంగా సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి కి గ్రామ బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ లో వంద మొక్కలు నాటడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని మహిళలు వారి సమస్యలు ఎంపీ తో వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐ కీ అప్పజెప్పాలివిలేకరులు అడిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై ఎంపీ మాట్లాడుతూ ఫోన్ ట్యాంపింగ్ వ్యవహారం చాలా నీచమైన చర్య భార్యా భర్తలు మాట్లాడే విషయం కూడా వినడం సిగ్గు మాలిన చర్య కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐ కీ అప్పచెప్పి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుతున్నామని నాటిన మొక్కలను విధిగా సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పర్యావరణ పరిరక్షణ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, మోహన్ సింగ్, విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, ప్యాట అశోక్, రంగన్న గౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా.గూడూరు మండలం ఎపూరు గ్రామంలోని రేకులతండ కు చెందిన భానోత్ మోతిరాం గత 50 సంవత్సరాల నుండి సర్వే నెం.664/2 లో గల రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేసి ఇవ్వాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి లో ఎస్.కె. షహీన్,పి.నాగమణి హెడ్ కుక్ అసిస్టెంట్ గా తాము కొంత కాలం పనిచేశామని అట్టి కాలానికి జీతం ఇంతవరకు ఇవ్వలేదని, అట్టి కాలానికి నా జీతాన్ని ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ చైతన్య తను నిరుద్యోగినని, తన బ్రతుకు దెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాధి కల్పించాలని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తను తన భర్త నుండి విడాకులు పొంది ఒంటరిగా పాపతో జీవిస్తున్నాని, పాపను పోషించుకోవడానికి బ్రతుకు దేరువుగా ఏదేని ఒక కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు. మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేఖ్యా తండాకు చెందిన బానోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నెంబర్ కొత్త పాస్ బుక్ లో ప్రభుత్వ భూమి అని పడిందని, అదే సర్వే నెంబర్ తో పాత పాస్ బుక్ లో పట్టా భూమి అని ఉండెనని, నాకు నా తల్లి తండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్ బుక్ లో పట్టా భూమి అని తన పాస్ బుక్ లో ప్రభుత్వ భూమిగా పడిందని నా సమస్య పరిష్కరించి సరిచేసి న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన ( 106 ) దరఖాస్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు,ఎల్. డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు

● చౌదర్‌గూడాలో అమ్మకు వందనం కార్యక్రమం ● అమ్మకు వందనం కార్యక్రమం సందర్భంగా పలు గ్రామాల్లో మొక్కలు నాటిన చౌదరిగుడా మండల బిజెపి అధ్యక్షుడు ఎదిర రాజు ● కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు





**తొలి అక్షరం/చౌదరి గూడెం, జూన్ 23:** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, పర్యావరణాన్ని మనం సంరక్షిస్తే పర్యావరణం మన జీవన విధానాలను కాపాడుతుందని, అంతరించిపోతున్న అటవీ సంపదను తిరిగి సంరక్షించే బాధ్యత మన పైన ఉందని చౌదరి గూడెం మండల బీజేపీ అధ్యక్షుడు ఎదిర రాజు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుని అందుకుని కొనసాగుతున్న అమ్మకు వందనం కార్యక్రమం సందర్భంగా చౌదర్ గూడ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఇతర రాజు మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన చౌదరి గూడెం మండల కేంద్రంలో, ఎదిర గ్రామంలో, రావిర్యాల గ్రామంలో రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు తో పాటు కలిసి మొక్కలను నాటారు. అమ్మకు వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాసు, మండల బిజెపి నాయకులు గొల్ల రాజు, శ్రావణ్, రంగ, బసవరాజ్ రవి, యాదగిరి, సింహాద్రి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి పిల్లలు ప్రభుత్వ బడిలో చేరిక






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** సంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కోలిశెట్టి సత్యనారాయణ బడి బాట కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై ఊరూర ,వాడవాడల ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో కళాజాత కార్యక్రమము నిర్వహించి ప్రజలను ప్రభుత్వ పాఠశాలలో అందించే మెరుగైన విద్యను అభ్యాసం చేయాలని చైతన్య పరచడం జరిగింది.ఇదే క్రమంలో ప్రభుత్వ విద్యావిధానాలు , ఉపాధ్యాయుల పనితీరు పై పూర్తి విశ్వాసంతో తన కూతురు భవిష్య పటేల్ ను పాప బంగారు భవిష్యత్తు కోసం మండల ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి నాల్గోవ తరగతిలో అడ్మిషన్ చెయ్యడం జరిగింది. ఈ నేపథ్యంలో పాఠశాల అభివృద్ధి కోరకు రూ 20,000 వితరణ చేసి నోట్‌బుక్, పెన్నులు, పెన్సిలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమములో డీఈవో రవీందర్రెడ్డి, డి పి ఆర్ ఓ రాజేంద్ర ప్రసాద్, బిసి సంక్షేమ అధికారి నరసింహారావు కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పూర్ణ చందర్,స్పూర్తి ఫౌండేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కంబాలపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు మైస శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి, రాధిక, సువర్ణ, శ్రీజ కంబాలపల్లి గ్రామ ప్రజలు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ వినియోగదారుల ప్రజావాణి కార్యక్రమం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార ధ్యేయంగా "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం ప్రతి సోమవారం చేపడుతున్నామని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసాచారి స్పష్టం చేశారు.ఇందులో భాగంగా వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు " విద్యుత్ ప్రజావాణి" లో 512 ఫిర్యాదులు రాగా, 442 పరిష్కరించామని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు , మీటర్ల సమస్యలు , విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు , క్యాటగిరి మార్పు , పేరు మార్పు ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు. వారితో సత్ సంబంధాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు.సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు . డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు .."విద్యుత్ ప్రజావాణి" వినియోగదారులకు మరింత చేరువలో అయ్యి వారితో మమేకమై ఉద్యో గస్తులు అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని వివరించారు.






# మానవత్వం చాటుకున్న కొందుర్గు మండలం ప్లంబర్స్

**తొలి అక్షరం/కొందుర్గు, జూన్ 23:** కొన్ని రోజుల క్రితం ఉమెంత్యాల్ గ్రామానికి చెందిన ప్లంబర్ ఇసంతపురం శ్రీకాంత్ రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న కొందుర్గు మండలం ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు అంతా కలిసి ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులని వాళ్ళ తల్లిని వాళ్ల భార్యను వాళ్ళ పిల్లలను పరామర్శించి ఆ కుటుంబానికి 41,500 (నలబై ఒక వేల ఐదు వందలు) రూపాయలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా మూడు 25 కిలోల బియ్యం సంచులు ఇవ్వడం జరిగింది కావున ప్రతి ఒక్క ప్లంబర్ కలిసి తమ వంతు సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఆ కుటుంబానికి ఎల్లవేళలా మేమంతా ఉంటాం అని చెప్పారు.

# ఇకపై అన్నింటికీ ఒకటే ఎమర్జన్సీ నెంబర్.. కొత్త నెంబర్ ఇదే !

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చింది. ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ – 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పోలీస్ సహాయం (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ – 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా.. సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాష్ట్రంలో 112 నంబర్‌ను యాక్టివ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. 112 నంబర్‌కు ఫోన్ చేయగానే, కాల్ కేంద్రం లొకేషన్‌ను జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేసి.. సంబంధిత పోలీస్ స్టేషన్, అంబులెన్స్ లేదా ఫైర్ సర్వీసులకు సమాచారం పంపుతుంది. అత్యవసర పరిస్థితుల్లో రిస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతులు, టెక్నాలజీ టూల్స్‌తో వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. కాల్‌కు స్పందించడానికి ప్రత్యేకంగా ట్రెయిన్డ్ సిబ్బంది 24/7 విధులలో నియమితులయ్యారు. ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ స్మార్ట్‌ఫోన్లలో ప్యానిక్ బటన్ని నొక్కినట్లయితే వెంటనే 112కు కాల్ అవుతుందని స్పష్టం చేశారు. అలాగే 112 ఇండియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకున్నట్లయితే... ఒకే టచ్‌తో పోలీసులు, అంబులెన్స్, ఫైర్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మహిళల కోసం ప్రత్యేకంగా ఎస్‌ఓఎస్ ఫీచర్లు, ఫేక్ కాల్ సిస్టమ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మరోవైపు స్కూళ్లు, కాలేజీలు, కమ్యూనిటీ హాల్స్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా, పత్రికలు, టీవీ చానళ్లలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ అవగాహన వాహనాల ద్వారా సమాచారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.

# రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ముఖాముఖీ కార్యక్రమం

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా రేపు అనగా (24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని (49) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు,ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 డబ్బులు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల తెలిపారు.కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆమె కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే
# గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయి

● సిపిఎం గెలుపు కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలి

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గెలిస్తేనే గ్రామాలు ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందుకు పోతాయని గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు ఉత్సాహపూరితంగా జరిగాయి.రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నిస్వార్ధంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రామన్నపేట మండలంలో అధిక గ్రామాల్లో గెలిపించి విజయ డంకా మోగించాలన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వం అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి పోరాటం చేస్తుందన్నారు. “ఊర్లో పెళ్ళికి కుక్కల హడావిడి” అన్నచందంగా ఐదు సంవత్సరాల పాటు పట్టణాల్లో, ఇతర వ్యాపార వ్యాపకాల్లో ఉండి ఎన్నికల రాగానే డబ్బులు,మద్యం వెదజల్లుతూ గ్రామ ప్రజలను మాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అలాంటివారిని గెలిపిస్తే కాంట్రాక్టులు, కమిషన్లతో గ్రామాన్ని దోచుకు తింటారు. ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా నాయకులను కమ్యూనిస్టులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం




కార్యకర్తలు గ్రామాల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తాచాటెందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.**రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యుడు జల్లల పెంటయ్య** మండలంలో అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.రామన్నపేట మండలంలో గత కాలం నుండి అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారంకోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, దశాబ్దాలుగా పూర్తి కానీ ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి కాక రైతాంగం ఇబ్బంది పడుతుంది.గ్రామాల్లోకి లింకు రోడ్లు దెబ్బతిని ప్రయానాలు నరక కూపాలుగా మారాయని అన్నారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు



నడవకపోవడంతొ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే నడపాలని అన్నారు. మండల వ్యాపిత సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

● సిపిఐ దాసరి వెంకట రాములు, సింగు కాలనీల శాఖ మహాసభల్లో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 23:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దాసరి వెంకట రాములు( ఫైర్ స్టేషన్ ) కాలనీ, సింగు నరసయ్య కాలనీ శాఖ మహాసభ అక్కినపల్లి శీను, గుగులోత్ వీరేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలకు రిజిస్ట్రేషన్ లేకున్నా పట్టాలు లేకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సర్టిఫికెట్లు కావాలని 67 గజాలలనే కట్టాలని అధికారులు కొర్రీలు పెట్టి మంజూరి అయిన ఇండ్లను




లాగేసుకుంటున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులతో చర్చలు జరిపి పేద ప్రజలకు ముఖ్యంగా ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యేలా చూడాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు శివారు కాలనీల్లో మంజూరు చేసి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 58 జీవో కింద పట్టాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. పట్టాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కొర్రీలు లేకుండా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో శివారు కాలనీలలో



పేద ప్రజలకు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ చొరవచూపి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం మరియు పెన్షన్లు, రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని కోరారు.ఈ మహాసభలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి ,ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, అక్కినపల్లి శ్రీనివాస్, గుగులోత్ వీరేందర్, హట్యా నాయక్ ,దస్తగిరి, కేదాసు లావణ్య,చెక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# విద్య ప్రతి ఒక్కరి హక్కు..

● ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ● కేరళలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** విద్య ప్రతి ఒక్కరి హక్కు అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ అన్నారు. ఈనెల 27, 28, 29 ,30 తేదీలలో కేరళ రాష్ట్రంలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 18వ జాతీయ మాహా సభలను విజయవంతం చేయాలి అని ఈరోజు ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ప్రజా సంఘాల ఆఫీస్ దగ్గర జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ.. 1970 డిసెంబర్ 30న ఏర్పాటైన ఈ ఎస్ఎఫ్ఐ సంస్థ, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం, మరియు ప్రగతిశీల విద్యా విధానాల కోసం పోరాడుతోంది. ఎస్ఎఫ్ఐ ఏర్పాటు సిద్ధాంతం విద్యార్థి సమాజాన్ని సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకంగా ఉపయోగించడం మీద ఆధారపడి ఉంది...అని ఎస్ఎఫ్ఐ యొక్క సింద్ధాంతాలు మొదటిది విద్యా అనేది ప్రతి ఒక్కరి హక్కు. అన్ని వర్గాల విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన మరియు అణగారిన వర్గాలకు, నాణ్యమైన మరియు సరసమైన విద్య అందుబాటులో ఉండాలని నమ్ముతుందన్నారు **సామజిక న్యాయం కోసం పోరాటం** కుల మత,లింగ మరియు ఆర్థిక వివక్షలను రూపుమాపడానికి విద్యార్థి ఉద్యమాలను ఒక వేదికగా ఉపయోగిస్తుంది. దళిత, ఆదివాసీ, మైనారిటీ, మరియు మహిళా విద్యార్థుల హక్కుల కోసం పోరాడటం దీని ప్రధాన లక్ష్యం...**ప్రగతిశీల మరియు శాస్త్రీయ**




**దృక్పథం** ఎస్ఎఫ్ఐ విద్యా విధానం శాస్త్రీయ, లౌకిక, మరియు ప్రజాస్వామ్య ఆలోచనలపై ఆధారపడి ఉండాలని వాదిస్తుంది. మతోన్మాదం, మూఢనమ్మకాలు, మరియు రాజకీయ హస్తక్షేపం నుండి విద్యను కాపాడటం దీని సిద్ధాంతంలో కీలక భాగం.**సామ్రాజ్యవాద వ్యతిరేకత** ఎస్ఎఫ్ఐ ఏర్పాటు సమయంలో సామ్రాజ్యవాదం మరియు దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడే ఒక అంతర్జాతీయ విద్యార్థి ఉద్యమంగా ఆవిర్భవించింది. ఇది సోషలిస్ట్ ఆలోచనల నుండి ప్రేరణ పొంది, దోపిడీ రహిత సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకొని పని చేస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షాకార్యదర్శులు సుమయిర్, జి. శివ శంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్,మొహమ్మద్ హాజీ, నితిన్ కుమార్, రాకేష్, సిద్దు, జాఫర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఎన్నో ఏండ్ల కల నెరవేర్చుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీ వాసుల 30 ఏండ్ల కలను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మరియు తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ల చేతుల మీదుగా అంబేద్కర్ భవనంకు భూమి




పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్,నాయకులు పంజాల నర్సయ్య, నాగం లక్ష్మారెడి, తవిటి రాములు,ఎద్దు వెంకన్న, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్ ,ఉగ్గె నరేష్, దిగోజు నరసింహచారి,ఎండీ జహంగీర్, ఎండీ మజీద్, ఎలగందుల శ్రీనివాస్, బద్దుల వెంకన్న,వేముల గణేష్,గట్టు రాజు, కొంగరి విద్యాసాగర్, డబ్బేటి లక్ష్మణ్,గట్టు శేఖర్,బూడిద శేఖర్, ఎలగందుల మహేష్,చిత్తర్ల అనిల్,మామిడి అనిల్,దిగోజు భరత్ ,తదితరులు పాల్గొన్నారు.



---




## నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలి

**- సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇగ్బాల్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సిపిఎం పార్టీ ఆలేరు పట్టణ కమిటీ సమావేశము సోమవారం రోజున సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి స్కూల్ ఉండడం వలన విద్యార్థులు అందరికీ విద్యా వ్యవస్థకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడం వలన విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు. ఆలేరు పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఇది కేవలం నామమాత్రంగా మిగిలిపోయిందని ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు అందరూ ఆలేరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంతంకి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సౌకర్యాలను ఇతర మండలాలకు తరలించుకుపోవడం వలన ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే మెడికల్ కాలేజ్ ను గుట్ట ప్రాంతానికి తరలించుకు పోవడం ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయడం కాకుండా మెడికల్ కాలేజ్ యొక్క సేవలను కూడా విస్తృతం చేసేపరిస్థితి లేకుండా పోయిందని జాతీయ రహదారికి రైల్వే లైన్ కు దగ్గరగా ఉండవలసినటువంటి ఉన్నతమైనటువంటి విద్యాసంస్థలు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన స్థలాల్లో తమకు భూములు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని తగాదాలు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే కల్పించుకొని ఆలేరు ప్రాంతానికి మంజూరు అయినటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని ఆలేరు పట్టణము లేక పరిసర ప్రాంతంలో నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, రాజేష్, మాదాని నవీన్, ఘనగాని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు కమిషనర్ హోదాలో తొలిసారిగా గుట్టకు వస్తున్న బోరెడ్డి అయోధ్య రెడ్డి


**- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ యాదగిరి లక్ష్మి నర్సింహాస్వామి దర్శనం కోసం తెలంగాణ సమాచార హక్కు కమిషనరు హోదాలో తొలిసారి వస్తున్న బోరెడ్డి అయోధ్య రెడ్డికి స్వాగతం పలుకుతున్న యాదాద్రి భువన గిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు , భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివస్ సందర్భంగా హైదరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కారింగుల యాదగిరి రాజయోగి భువనగిరి కాంటెస్ట్ ఎంపీ కాంటెస్ట్ సిరిసిల్ల ఎమ్మెల్యే ఓబీసీ జాతీయ అధ్యక్షుడు.



# పిల్లల అభ్యాసం, వినోదం, సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించండి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన (కిడ్జీ) కిట్ జి స్కూల్ ప్రారంభం






**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** పాఠశాలకు వచ్చి విద్యార్థినీ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్య, వినోదం, సంక్షేమంపై నిర్వాహకులు దృష్టి కేంద్రీకరించాలని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం పట్టణంలోని రాచప్ప కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్ జి స్కూలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ మహేష్, మౌనిక లను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే చిన్నారులకు విద్యపై అవగాహన కల్పించడంతోపాటు వినోదం, సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి బిడ్డ యొక్క ప్రత్యేకతను, అనంతమైన సామర్థ్యాన్ని గుర్తించి బోధించేందుకు కృషి చేయాలని సూచించారు. చిన్నపిల్లల పై ఎక్కువగా భారం వెయ్యకుండా వారి సామర్థ్యానికి అనుగుణంగా విద్యను నిర్మించాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య, నైపుణ్యం అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ కిడ్జీ స్కూల్ ద్వారా చిన్నారి విద్యార్థులకు వినోదంతో పాటు నైపుణ్యం కలిగిన విద్యను నేర్పించేందుకు కృషి చేస్తామని సూచించారు. రెండున్నర సంవత్సరాలు దాటిన చిన్నారులను మాత్రమే తమ పాఠశాలలోకి అనుమతిస్తున్నామని, వారి నుండి అడ్మిషన్స్ తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే వరకు పూర్తి బాధ్యత తమ పాఠశాల తీసుకుంటుందని వివరించారు. కిడ్జి పాఠశాల ద్వారా చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు స్కిల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, పి. నందిని, కే. నందిని తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉచిత టోల్ ఫ్రీ నెంబర్లుపై అవగాహన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం రామన్నపేట ఎంఎల్ఎస్సీ ఆధ్వర్యంలో గుండాల మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో పారా లీగల్ వాలంటీర్లు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం,ఎండీ మౌలానాలు కలసి పిల్లలకు పాఠశాల స్టాఫ్కు ఉచిత న్యాయ సేవా సలహాలు కొరకు టోల్ ఫ్రీ 15100, మరియు ఇతర నెంబర్ల 1098, 108, 102, 111, 100,181,తదితర నంబర్ల గురించి అవగాహన కల్పించటం, డ్రాప్ ఔట్ నిర్మూలన, చైల్డ్ మ్యారేజ్ ను నిరోధించడం, బాలల హక్కులు, చెడు వ్యసనాలు అగు "సెల్ ఫోన్" వాడటం తదితర అంశాలపై కూడా అవగాహణ కల్పించమైనది. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు కూడా తమ అభిప్రాయాలను కోతుల బెడద వల్ల భయ భ్రాంతులకు గురి అగుచున్నామని, సోలార్ ఫెన్సింగ్ వేయించాలని ,ఇన్చార్జి ఎస్ఓ ఉన్నారు, ఫుల్ టైం ఎస్ఓ కావాలని సభాముఖంగా విన్నవించు కొన్నారు. అనంతరం మధ్యాన్న భోజనం పరిశీలించి మౌళిక వసతుల ఏర్పాట్లు, పరిశుభ్రత కూడా పరిశీలించనైనది . 262 మంది విద్యార్థినీలు, ఉపాధ్యాయ సిబ్బంది - 08, నాన్ టీచింగ్ స్టాఫ్ -11 మంది, పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** బలిదాన్ దివాస్ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఫోటో కి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బలి ఇంద్రారెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బిజెపి బూత్ అధ్యక్షులు రాగటి మత్స్యగిరి గౌడ్, లోడి వెంకటయ్య గౌడ్ , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, సోషల్ మీడియా కో కన్వీనర్ బండారి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు పరమదేవర శివరాజ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బోడుప్పల్ మున్సిపల్ ఎదుట బాధితులు ఆందోళన




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి,జూన్ 23:** ఎన్నో సంవత్సరాలుగా తాము నివాసము ఒటున్న ఇళ్ల స్థలాలను కబ్జా చేసేందు కు ప్రయత్నిస్తున్న కొంతమంది వ్యక్తులు తమకు అక్రమంగా నోటీసులు పంపి వేధిస్తున్నారని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామానికి చెందిన పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ను కలిసిన బాధితులు మాట్లాడుతూ.. చెంగిచెర్ల గ్రామం పరిధిలోని 34,35,36 సర్వే నంబర్ల పరిధిలోని దాదాపు 37 ఎకరల భూమిని దాదాపు 40, 50 సంవత్సరాల క్రితం లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చారని తెలిపారు. ఈ ప్రాంతంలో దాదాపు 400 మంది నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నామని, తమకు అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ప్రభుత్వమే రోడ్లు వేసిందని మురుగు కాలువల సైతం నిర్మించింది అని విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారని అందరికీ ఇంటి నంబర్లు కేటాయించి పన్నులు సైతం వసూలు చేస్తున్నారని తెలిపారు. కానీ కొద్ది రోజుల క్రితం తమ ప్లాట్ల వద్దకు వచ్చిన పలువురు వ్యక్తులు ఇట్టి భూమి తమకు చెందినదని మా ముత్తాతలు ఇక్కడ వ్యవసాయం చేశారని ఈ భూమి తమదే మీరంత ఇళ్లను ఖాళీ చేయాలని వేధిస్తున్నారని తెలిపారు. కోర్టు ద్వారా నోటీసులు సైతం పంపారని వారు తెలిపారు. దాదాపు 50 సంవత్సరాలుగా తాము ఇక్కడే నివసిస్తున్నామని తమ వద్ద అన్ని రకాల పత్రాల ఉన్నాయని అధికారులు వీటిని పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, సోమయ్య వినోద్ కుమార్, బాలయ్య, జగదీష్, వెంకటేష్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలిదాన్ దివస్


- డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా

**తొలి అక్షరం/అయిజ/అలంపూర్ జూన్ 23:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మహోన్నత దేశ భక్తుడు,దేశం కోసం,ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలిపారు.వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా,73 వ వర్ధంతికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల పి హెచ్.సి.లో సామూహికంగా మొక్కలను నాటడం జరిగింది.దేశంలో ప్రతి సంవత్సరం అనేక వర్ధంతులు జరుపుకుంటారు.అయితే,ఆ పవిత్ర ఆత్మలు,చాలా అదృష్ట వంతులు,వారి మద్దతు దారులు లేదా ఆదర్శాలు తమ ప్రయత్నాల ద్వారా తమ త్యాగాన్ని అర్థవంతం చేసి చరిత్ర సృష్టిస్తారు. డాక్టర్.శ్యామా ప్రసాద్ ముఖర్జీ అటు వంటి అత్యున్నత పవిత్ర ఆత్మలలో ఒకరు అని అన్నారు.అతను జూన్ 23,1953 న దేశంలో రెండు జెండాలు రెండు చట్టాలు,మరియు రెండు తలలు దో,నిషాన్, దో,విధాన్ మరియు దో,ప్రధాన్ డిక్రీని తిరస్కరించి ఐక్య భారత్ కోసం తన ప్రాణాలను త్యాగం చేశాడు. పార్లమెంటు సభ్యుడిగా మరియు భారతీయ జన సంఘ్ అధ్యక్షుడి గా డాక్టర్.ముఖర్జీ పార్ల మెంటులో అప్పటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూతో నేను రాజ్యాంగాన్ని కాపాడుతాను లేదా లేకపోతే చనిపోతాను అని అన్నారు ఆయన అనుమతి లేకుండా జమ్మూ కాశ్మీర్కు వెళ్లారు.షేక్ అబ్దుల్లా ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది.అరెస్టు చేసిన కొన్ని రోజులకే ఆయన మరణించినట్లు ప్రకటించారు.వాస్తవానికి,దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మొదటి భారతీయుడు ఆయన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్,మహేష్, వీరేష్ గౌడ్,భీమన్న,జీ.రఘు,టి.నరసింహులు భీమేష్,భాను తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు

**తొలి అక్షరం/గద్వాల జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో,డి.ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా,ఎస్పీ.టి శ్రీనివాస రావు తెలిపారు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్,డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్ట పరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగు తుందన్నారు.గ్రీవెన్స్ డే,లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందు పరుస్తూ ఏ,మేరకు పరిష్కారం అయ్యాయో,ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే,ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని జిల్లా ఎస్పీ,తెలిపారు.ఈ రోజు వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 15 ఫిర్యాదులు ప్లాట్స్ ఆక్రమణకు సంబంధించి 02 గొడవలకు సంబంధించి 02,వేధింపులకు సంబందించి 02,ఇతర అంశాలకు సంబంధించి 03,ఫిర్యాదులు రావడం జరిగింది.

## ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతులకు సీడ్ కంపెనీలు మూల్యం చెల్లించాలి




**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా లోని ఫెయిల్ అయిన రైతుల అందరికీ అన్ని సీడు పత్తి విత్తనాల కంపినీలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం డబ్బును ఈనెల 25వ తేదీ వరకు చెల్లించాలి.ఒకవేళ రైతు కమీషన్ ఆదేశాలను పాటించి పత్తి విత్తన కంపినీలు రైతులకు పూర్తి డబ్బు చెల్లించకపోతే అవసరమైతే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టుకు కూడా వెళతాం.బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ డిమాండ్,సీడు పత్తి కంపినీలు,ఆర్గనైజర్లు ఒక ముఠాగా ఏర్పడి సీడు పత్తి రైతులు వారు పండించిన పంటను పాస్ అయినప్పటికీ ఫెయిల్ చేస్తూ రైతులను మోసం చేసిన సీడ్ కంపినీలపై,ఆర్గనైజర్ల పై,చర్యలు తీసుకోవాలని రైతులకు డబ్బు ఇప్పించి న్యాయం చేయాలని ఈనెల 10 వ తేదీన హైద్రాబాద్ లో రైతు కమీషన్ కు పిర్యాదు చేస్తే,మా బిఆర్ఎస్ పార్టీ పిర్యాదుకు స్పందించి ఈనెల 13 వ తేదీన గద్వాల జిల్లా కేంద్రానికి క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చిన రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డి నేడు హైద్రాబాద్ లోని,బిఆర్ కె.భవన్ లో,రైతు కమీషన్ మరియు సీడు పత్తి కంపెనీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటు చేసి,బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ పోరాటం వలన గద్వాల జిల్లాలోని ఫెయిల్ ఐన రైతుల అందరికీ అన్ని సీడుపత్తి విత్తనాల కంపినీలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం డబ్బును ఈనెల 25 వ తేదీ వరకు చెల్లించాలని రైతు కమీషన్ ఆదేశించడం,జిల్లా రైతుల విజయంగా విజయ్ కుమార్ అన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంపల్లెర్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులైన ఆంబోజు శ్రీనివాస్ కు 45,000 రూపాయలు, కన్నబోయిన రాజుకు 60,000 రూపాయల చెక్కును తాజామాజీ జడ్పీటీసీ సభ్యులు నరేందర్ గుప్తా అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఆంబోజు నర్సింహా,మహేష్, పాల్గొన్నారు.

## పెదవారి సొంత ఇంటి కల నేరవేరుతున్న వేల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం పేదవారి సొంత ఇంటి కల.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే సహకారంతోటి సోమవారం రోజు యాదగిరిగుట్ట మున్సిపల్ మూడవ వార్డులో పేదవారు సొంత ఇంటి కలను నిజం చేసుకుంటున్న వేళ. ఇంటి నిర్మాణంలో భాగంగా కలమ్మ ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ మూడో వార్డు ఆఫీసర్ రమేష్, చిత్తర్ల బాలయ్య, మాజీ వార్డు సభ్యులు ఆకుల గణేష్, గుడ్ల నరేష్ కుమార్ ,బూడిద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో ఇందిరమ్మ ఇల్లుకు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ముగ్గు పోయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒకటవ వాడు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి. మున్సిపాలిటీ అధికారులు మరియు కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు తుమ్మల భాగ్యమ్మ మాట్లాడుతూ నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు కౌన్సిలర్ చింతలఫణి సునీతకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దోనకొండ కృష్ణ, ఎండి బాబా, ఉప్పలయ్య, యాదగిరి, మొదలగువారు పాల్గొన్నారు.

## మోత్కూర్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ వెంకటేశ్వర్లు బాధ్యతలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు హౌస్ ఆఫీసర్ (SHO)గా సీఐ సి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ ఎస్బీలో పని చేసిన ఆయన బదిలీపై మోత్కూర్ పోలీసు స్టేషన్ కి వచ్చారు.



# అందాల ఇస్మార్ట్ బటర్‌ఫ్లై



ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ నభా నటేష్ ఈ మధ్య కాలంలో కాస్త స్లో అయింది. గత ఏడాది 'డార్లింగ్' అనే వెబ్ మూవీతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతానికి ఈమె పెద్దగా సినిమాలు ఏమీ చేయడం లేదు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పటికి కన్ఫర్మ్ అయ్యేది క్లారిటీ లేదు. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తన సినిమాలతో వస్తానంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ధీమాగా చెప్పుకొచ్చింది. నభా నటేష్ సినిమా ఆఫర్ల సంగతి పక్కన పెడితే రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.ఇంత అందమైన నభా నటేష్‌కి ఆఫర్లు రావడం లేదు పాపం అంటూ నెటిజన్స్ ఎప్పుడూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి తన ఫాలోవర్స్‌తో పాటు అంతా కూడా అబ్బ నభా అంటూ చూపు తిప్పుకోనివ్వకుండా చూసే విధంగా అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. బ్లూ నెట్టెడ్ డ్రెస్‌లో కనిపించిన ఈ అమ్మడు కవ్విస్తోంది. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడు మళ్లీ మళ్లీ తిరిగి చూసే విధంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాదారణంగానే నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా నభా కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు అంతా కామెంట్స్ చేస్తున్నారు.సింపుల్ మేకోవర్‌తో, సింపుల్ ఔట్ ఫిట్‌లో నభా నటేష్ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అనే విధంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరోనా ముందు వరకు ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఇండస్ట్రీలో ఈ అమ్మడు బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి కరోనా కారణంగా ఆఫర్లు దక్కలేదు. ఏడాది పాటు పెద్దగా సినిమాలు చేయక పోవడం వల్ల ఆఫర్లు తగ్గాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ సినిమా ఇండస్ట్రీలో బిజీ కావాలని ప్రయత్నాలు చేస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి.కర్ణాటకలోని ఉడిపిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఈ అమ్మడు జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించింది. అంతే కాకుండా మోడలింగ్ తోనూ ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకుంది. కాలేజ్ రోజుల్లోనే భరతనాట్యం శిక్షణ పొందడం వల్ల ఈ అమ్మడికి డాన్స్‌లో మంచి ప్రావిణ్యం దక్కింది. ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే నభా నటేష్ అద్భుతమైన డాన్సర్‌గా గుర్తింపు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కొత్త సినిమాల కోసం వెయిట్ చేస్తుంది. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఒక సినిమా అయినా కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# డ్రగ్స్ కేసులో హీరో శ్రీరామ్ అరెస్ట్



కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది.

వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు. ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. 'రోజా పూలు' సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే 'హరికథ' అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మహేశ్ బాబు మనసు దోచిన

# 'సితారే జమీన్ పర్'




బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' పై సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమాను వీక్షించిన ఆయన, తన అనుభూతిని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని, కంటతడి పెట్టిస్తుందని, అదే సమయంలో చప్పట్లు కొట్టేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు.మహేశ్ బాబు తన పోస్ట్‌లో.. "'సితారే జమీన్ పర్' ఒక అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ గత చిత్రాల మాదిరిగానే ఇది కూడా ఒక క్లాసిక్. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు" అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఆయన మాటలు సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.'సితారే జమీన్ పర్' చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇది 'తారే జమీన్ పర్' చిత్రానికి సీక్వెల్‌గా ప్రచారం పొందింది. మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న కొందరికి ఒక కోచ్ బాస్కెట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దే ఇతివృత్తంతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇందులో ఆమిర్ ఖాన్ కోచ్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు.




# రకుల్ సమ్మోహన రూపానికి ఫిదా

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత బాలీవుడ్ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ముంబై చిత్రసీమలోను రకుల్ ఫ్యాషనిస్టా వైబ్స్ కి ఫిదా అవ్వని వారు లేరు. అక్కడ నటుడు, ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానీ ఈ బ్యూటీతో నిండా ప్రేమలో మునిగిన సంగతి తెలిసిందే. రకుల్-భగ్నానీ జంట వివాహం అనంతర జీవనశైలి గురించి ఎక్కువగా చర్చ సాగుతోంది. ఈ జంట చాలా కోణాల్లో ఆదర్శ జంట. ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా ఉద్యమంలో గౌరవనీయ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యోగా డే ఉత్సవాల నుంచి భర్త జాకీ భగ్నానీతో రకుల్ యోగా ఫీట్స్ కి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. రకుల్ నిరంతర ఫోటోషూట్లు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. % తాజాగా హిందూస్తాన్ టైమ్స్ కోసం స్పెషల్ ఫోటోషూట్ లో పాల్గొంది రకుల్. ఇది ఫ్యాషనిస్టా రకుల్ లో కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. రకుల్ ఫోటోషూట్లలో వన్ ఆఫ్ ది బెస్ట్ అని పొగిడేస్తే తప్పు లేదు. రకుల్ ముగ్ధ మనోహర రూపాన్ని ఫోటోగ్రాఫర్ క్యాప్చర్ చేసిన తీరు ఎంతగానో ఆకట్టుకుంటోంది. రకుల్ పూసలతో రూపొందించిన డిజైనర్ టాప్ ధరించి అందంగా కనిపించింది. ఆ మెడలో అలంకరించిన డిజైనర్ ఆభరణం, చెవులకు డిజైనర్ లోలాకుల కాంబినేషన్ ఎంతగానో ఆకర్షిస్తోంది. అలాగే డిజైనర్ బ్రీడ్స్ బ్లౌజ్ కి తగ్గట్టే పొడవాటి లెహంగాను రకుల్ ధరించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే రకుల్ చివరిగా భారతీయుడు 2 (ఇండియన్ 2)లో కనిపించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. తదుపరి భారతీయుడు 3లో నటించాల్సి ఉంది.. కానీ దీనికి సంబంధించిన అప్ డేట్ లేదు. అలాగే అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే 2లోను రకుల్ నటిస్తోంది.

# 'పెద్ది' కోసం చరణ్ మరో సాహసం..

## ఉత్కంఠ రేపుతున్న రాత్రివేళ పోరాట దృశ్యాలు!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా, ఈ చిత్ర యూనిట్ ఓ కీలకమైన, ఉత్కంఠభరితమైన నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సమాచారం.ఈ యాక్షన్ ఘట్టాన్ని సహజమైన లైటింగ్‌కు పేరుపొందిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు తన కెమెరాలో బంధించారు. ఈ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను 'గ్రిట్టీ విజువల్స్‌తో కూడిన అద్భుతమైన ఘట్టం'గా చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు. నటుడిగా రామ్ చరణ్ అంకితభావాన్ని, నటనను ప్రశంసిస్తూ, ఆయన సెట్స్‌లో 'నిప్పులు చెరుగుతున్నారని' రత్నవేలు పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా కోసం భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా ఒక భారీ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో ఈ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ ట్రైన్ ఎపిసోడ్ కోసం ప్రఖ్యాత ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అత్యంత శ్రద్ధతో సెట్‌ను రూపొందించారని, ఇది భారతీయ సినిమా యాక్షన్ ప్రమాణాలను మరో స్థాయికి తీసుకెళుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. జూన్ 19 వరకు చిత్రీకరించిన ఈ సన్నివేశాల్లో రామ్ చరణ్ పలు సాహసోపేతమైన, ప్రమాదకరమైన స్టంట్స్ చేశారని తెలిసింది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాలకు 'పుష్ప 2' ఫేమ్, అలాగే క్రికెట్ షాట్‌తో పేరుగాంచిన నబకాంత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.దర్శకుడు బుచ్చిబాబు సానా సృష్టిస్తున్న ఈ భారీ ప్రపంచంలో రామ్ చరణ్ పూర్తిగా లీనమై, పాత్రకు ప్రాణం పోయడానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నారని సమాచారం.

# పేరు మార్చకపోతే స్క్రీనింగ్ కుదరదు..

## అనుపమ, సురేశ్ గోపి సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ నిరాకరణ




నటి అనుపమ పరమేశ్వరన్ తాజాగా కష్టాల్లో పడింది. ఆమె నటించిన మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ సినిమాలో కేంద్ర మంత్రి, నటుడు సురేశ్ గోపి కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా జూన్ 27న విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా విడుదలకు తాజాగా సెన్సార్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ఈ సినిమాకు సర్టిఫికేట్ ఇచ్చేందుకు నిరాకరించింది. జానకి అనే మహిళ కోర్టులో చేసే న్యాయపోరాటం గురించి ఈ సినిమాను తెరకెక్కించారు. జానకి పాత్రలో అనుపమనటిస్తుంది. ప్రవీణ్ నారాయణ్ ఈ సినిమాకు దర్శకుడు.అయితే సీతా దేవికి మరో పేరే జానకి. దీంతో దాడికి గురైన మహిళకు ఆ పేరు పెట్టడాన్ని సెన్సార్ బోర్డు తప్పుబట్టింది. వెంటనే టైటిల్, పాత్ర పేరును మార్చాలని చిత్ర యూనిట్‌కి సూచించింది. లేదంటే స్క్రీనింగ్‌కు అనుమతి ఇవ్వమని తేల్చి చెప్పేసింది. ఇక ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ దర్శకుడు ఉన్ని కృష్ణన్ ఈ వివాదం గురించి మాట్లాడుతూ.. జానకి అనే పేరును ఉపయోగించరాదని సెన్సార్ బోర్డు చిత్ర యూనిట్‌కి స్పష్టంగా తెలియజేసినట్లు చెప్పారు. మరో నిర్మాత కూడా తన సినిమా విషయంలో ఇలాంటి సమస్యే ఎదురుకున్నానని.. అప్పుడు జానకి అనే పేరును 'జయంతి' అనే మార్చామని తెలిపారు. మరి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్ర యూనిట్ ఏం చేస్తుందో వేచి చూడాల్సిందే.